# ఘన వ్యర్థ పదార్థాల యాజమాన్యంలో క్లిష్ట సవాళ్లు మరియు సాధారణ పరిజ్ఞానంతో కూడిన


## షేక్ అబ్దుల్ ఖాదర్

(మాజీ సంయుక్త సంచాలకులు, ఎం.ఏ.యు.డి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం)

## మాగంటి జె. ముత్తుకుమారస్వామి

(హెచ్.ఆర్.డి. కన్సల్‌టెంట్)


కేవలం భారతదేశంలో నగరాలలో ప్రతి సంవత్సరం 100 మిలియన్ల టన్నుల ఘన వ్యర్థ పదార్థాలను వెలువడుతున్నట్లు అంచనా. ఇది కాలుష్యం యొక్క అతి పెద్ద మూలం. భారతదేశం యొక్క నగర మరియు గ్రామీణ ప్రాంతాలలో చెత్త అనునది సర్వ సాధారణంగా మనకు కనిపించును. వీధి మూలలు మరియు ఖాళీ ప్లాట్లు చెత్తతో నిండియున్నవి, ప్రజా స్థలాలలో ఉమ్మి, మురుగు మరియు నీటి గుంటలు కుప్పలుగా కనిపించును. ఇది పెరుగుతున్న వినియోగం వలన చెత్త సంక్షోభం, ఆర్థిక సహకారం మరియు అభివృద్ధి సంస్థ యొక్క అంచనాల ప్రకారం దాదాపు మన దేశంలో 40% మునిసిపల్ వ్యర్థ పదార్థాలు సేకరించకుండా ఉండిపోతుంది. ఈ సమస్య పాలనా వైఫల్యాన్ని సూచిస్తుందా?

2000 సంవత్సరంలో భారత ఉన్నత న్యాయస్థానం విభజించడానికి వ్యర్థాలను తిరిగి వినియోగించుట మరియు ఎరువుగా మార్చుటకు సమర్థ వ్యర్థ నిర్వహణ కార్యక్రమాన్ని భారతదేశంలోని నగరాలన్నింటికీ అదేశించింది. మానవ మరియు పర్యావరణ ఆరోగ్యం పై దుష్ఫలితాలను తగ్గించుటకు మానవ చర్యల ద్వారా ఉత్పత్తి అయిన వ్యర్థ పదార్థాలను సేకరించుట, రవాణా చేయుట మరియు వాటిని నిర్మూలించు ప్రక్రియలను మునిసిపల్ ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ అని అందురు.

మనము ఇంకను వాస్తవ పరిస్థితులు శోధించని యెడల ఈ యొక్క సాధారణ దశలను నిర్వహించుటకు పట్టణ స్థానిక సంస్థలకు (అర్బన్ లోకల్ బాడీస్) ఎందువలన కష్టమౌతుందో తెలుస్తున్నది. ఈ యొక్క సంక్లిష్ట సవాళ్లను ఎదుర్కొనుటకు సలహాదార్లు తరుచు పరిష్కారాలను దిగుమతి చేసుకొనవలసినదిగా పట్టణ స్థానిక సంస్థలకు (యు.ఎల్.బి.లకు) సలహా ఇవ్వడం జరుగుతుంది మరియు మరింత శాస్త్రీయ మరియు అధునాతన పరిష్కారాలకు ఖర్చు అధికమౌను మరియు ఆ పరిష్కారం ఒక్కటే ఉత్తమమని చెప్పుటకు ఆస్కారం లేదు.

కొన్ని పరిస్థితుల్లో సమాజము యొక్క సంయుక్త వత్తిడి వల్ల మరియు నిర్వహణ నియమాల 2000 వలన వ్యర్థ పదార్థాల నిర్వహణకు సలహాదార్లు పట్టణ స్థానిక సంస్థలకు ఖరీదైన పరిష్కారాలను సూచిస్తూ తప్పు త్రోవ పట్టిస్తున్నారా? ఈ రోజుల్లో ముఖ్యమైన ఎంపిక ఏమిటంటే క్రొత్త కంప్యాక్టర్లు మరియు శాస్త్రీయ ల్యాండ్ ఫిల్స్‌లకు కోట్ల రూపాయలు ఖర్చు చేయడం మరియు అనతి కాలంలోనే అని కనుమరుగవడం జరుగుతుంది. ఇది వ్యర్థ పదార్థాలను ఎదుట నుంచి మరియు మనసు నుండి తాత్కాలికంగా మాత్రమే తొలగించుట అనే ఊరడింపుగా మాత్రమే మిగిలిపోవును.

మన దేశంలో పచ్చని నగరాలు ఎక్కువగా వ్యర్థ నగరాలుగా ఎందుకు మారుతున్నాయో మొదలు మనం కూలంకుషంగా అవగాహన చేసుకొనుటకు ప్రయత్నించుదాం. ఈ పరిస్థితి అసలు ఎందుకు కలిగింది మరియు ఈ పరిస్థితికి ఎవరు కారణం?

ఇవి నిజంగా వ్యర్థ రహిత మరియు చెత్త రహిత నగరాలకు దారి నిరోధకాలా?

- చాలినన్ని నిధులు
- మౌలిక సదుపాయాలు
- సాంకేతిక పరిజ్ఞానం
- నాయకత్వం
- సామాజిక భాగస్వామ్యం

కొన్ని సమస్యలు లేక అంతరాలు ఉన్నప్పటికీ అవి మార్గ నిరోధకాలు కానే కావు అని మన యొక్క ఆత్మశోధన వల్ల స్పష్టమౌతున్నది. ఈ సవాలు క్లిష్టమైనది.

పట్టణ స్థానిక సంస్థల యొక్క సిబ్బంది మరియు నిర్వాహకులకు వారందరు చెప్పేది ఒక్కటే, మా యొక్క కార్మికులు నిరంతరం ఊడ్చుట, మురుగు శుభ్రం చేయుట మరియు క్రమం తప్పకుండా వ్యర్థాన్ని తొలగించుట వంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించుతున్నారని తెలియచేయుచున్నారు.

**నిజానికి ఈ విషయంలో ప్రజలను నిందించవలసినది**

- వారు వ్యర్థాన్ని సేకరించరు
- ప్రజలు ఉదాసీనత కలవారు.
- వారు విచక్షణారహితంగా వ్యర్థ పదార్థాలను పారవేస్తారు.
- ఉమ్మి వేసిన యెడల మనము ఎటువంటి వినియోగ సుంకం లేక అపరాధ రుసుము విధించము. కావున మనము ఉత్తమమైన సేవలను అందించలేము.

సమాజాన్ని అడగండి వారు సహాయాన్ని అందిస్తారు. మనము దాచి ఉంచిన వ్యర్థ పదార్థాన్ని ఇచ్చినప్పటికీ కార్మికులు వారికి కావలసినవి తీసుకొని మిగిలినవి మన కండ్ల ముందే విసిరి వేస్తుంటారు. కావున మునిసిపాలిటీ వారు నిందకు అర్హులు.

- పట్టణ స్థానిక సంస్థల సేవలు సక్రమంగా లేవు.
- ఈ కార్మికులు శిక్షణ పొందిన వారు కారు, మనము సేకరించిన స్వల్పమైన చెత్తను వారు పారవేస్తారు.
- ప్రతి ఇంటి నుండి మరియు చెత్తకుండీ నుండి చెత్త సేకరణ సక్రమంగా మరియు సమయానుసారం లేదు.

- ఈ చెత్తను కేవలం పట్టణానికి దూరంగా ఉన్న ప్రదేశంలో ఇష్టం వచ్చినట్లుగా పారవేయుదురు.
- చెత్తను ప్రాసెస్ చేయరు, కార్మికులు మరియు కాగితాలు ఏరుకునే వారు చెత్తను కాల్చివేస్తారు.
- మనం ఇప్పటికే పన్నును చెల్లించినాము, మన చెత్తను పారవేయుటకు ఎందుకు డబ్బు చెల్లించాలి? కావున సేవలను అందుకునే వారిగా మనకు మెరుగైన యాజమాన్యం కావాలి.

**అంశము. సంఖ 1 :** సహోత్తేజం బాధ్యత గల ప్రవర్తన మరియు సేవలను అందుకునే వారు, ప్రజలు మరియు సేవలు అందించు వారి మధ్య సహకారంలలో లోపాలు.

**అంశము సంఖ్య 2 :** పైన తెలిపిన వాదన నిజమైన యెడల సూర్యాపేట, సాలూరు మరియు బొబ్బిలి వంటి పట్టణాలలో విజయగాధలు ఎందుకు ఉద్భవించాయి.

**అంశము సంఖ్య 3 :** కార్యాచరణల స్థాయి. చిన్న చిన్న పట్టణాలలో విజయవంతమైన పనులు 5 లక్షల జనాభా మించిన నగరాలకు సరిపోదు మరియు నిర్వహించరాదు.

**వ్యతిరేకించు అంశము**

- పైన తెలిపిన వాదన నిజమైన యెడల వరంగల్, గుంటూరు, విశాఖపట్నం కార్పొరేషన్లు వ్యర్థ రహిత మరియు చెత్త రహిత కార్యక్రమాలలో ఏ విధంగా విజయం సాధించారు?
- పై ఉదాహరణలు అధ్యయనం ఆధారంగా ప్రతి యొక్క పట్టణ స్థానిక సంస్థలకు తగు నమ్మకమైన పరిష్కారాలను పొందవచ్చును. మనం స్థానికంగా ఆలోచించాలి, స్థానికంగా పని నిర్వహించాలి మరియు ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శించాలి.
- వరంగల్, గుంటూరు మరియు విశాఖపట్టణం కార్పొరేషన్లలో ఏమయింది అనునది అధ్యయనం చేసి ఈ యొక్క విధానము అధ్యయనాన్ని అనుసరించి మనకు ఎటువంటి విధానాలను అమలు చేయాలి.
- సహోత్తేజాన్ని పెంపొందించండి - పారిశుధ్ధ్య కార్మికులు మరియు ప్రజలు - ప్రతి ఒక్కరి మరియు పాత్ర ఏమిటి - ప్రతి యొక్కరి పాత్రను సమర్థవంతంగా మరియు ప్రభావవంతంగా పరస్పరం అభినందించుకోండి.
- మనసు ఉంటే మార్గం ఉండగలదు - ప్రజల ధనముతో కోట్లు ఖరీదు చేసే పనిముట్లు మరియు యంత్ర సామగ్రిని పెంపొందించ గలగుతున్నాము - ఎందుకంటే దృష్టి స్పష్టంగా ఉంది మరియు వారి నుండి మనము ఆశించునది కూడా స్పష్టంగా ఉంది కనుక.
- సాంకేతిక పరిజ్ఞాన పర్యవేక్షణ యంత్రాంగం - వినియోగదారునికి సులభమైన పద్ధతులలో ఫిర్యాదు మరియు పరిష్కారము కొరకు వెబ్ ఆధారిత, సాంకేతికత, మొబైల్, ఎస్.ఎం.ఎస్. వంటి సంయుక్త పర్యవేక్షణ యంత్రాంగం అమలు జరుపుట.

- విధాన వ్యక్తీకరించుట - సేకరణ, రవాణా, ప్రక్రియకరణ (ప్రాసెస్) మరియు కార్మికుల ప్రయోజనాలకు విధానాలను నిర్వహించుట మరియు స్థిరత్వం కొరకు వ్యవస్థాపించుట.
- **ఎల్లప్పుడు ముఖ్య ప్రశ్నను సంబోధించండి - నా కొరకు అందులో ఏముంది ?** విజన్ మరియు మిషన్‌లో వాటాదారుల యొక్క అవసరాలను గమనించండి. ప్రజలు మెరుగైన సేవలు, శుభ్రమైన పర్యావరణం మరియు ఆరోగ్య ప్రయోజనాలు పొందగలరు. కార్మికులు సమర్థవంతమైన పని నిర్వహించ గలరు మరియు వారు అదనపు ఆదాయం, ఖర్చు తగ్గించుట, ఆర్థిక ప్రయోజనాలు మరియు మంచి పర్యావరణ ప్రభావం యు.ఎల్.బి. పొందగలరు.
- ప్రజలతో దృష్టిని పంచుకో, సామాజిక కూడకలో పాల్గొనుము.
- నీ యొక్క బృందంతో మిషన్‌ను ప్రణాళీకరించు, చైతన్య పరచు మారిన పరిస్థితులు అదుపు
- పాత్రలను మరియు బాధ్యతలను నిర్ధారించు, మంచి లక్ష్య నిర్ధారణ మరియు జట్టు పని నిర్వహణ.
- అవగాహన - నిర్ధారించబడిన ఆడియో, విజువల్ మరియు పార్టిసిపేటివ్ క్యాంపెయినింగ్.
- వ్యర్థ నిల్వల సేకరణ - గృహ సంబంధమైన, వాణిజ్య మరియు సమూహ జనరేటర్లు
- నియంత్రీకరించిన రవాణా - యు.ఎల్.బి. కొరకు మానవ శక్తి, ఇందన ఖర్చుల పొదుపు.
- సేంద్రీయ వనరుల కొరకు ప్రాసెసింగ్ ప్రణాళిక, కంపోస్టు ఎరువు, బయో-మెకానిజం.
- డంపింగ్ నుండి మళ్లింపు - కంపోస్ట్ యార్డ్‌ను మార్చుట. వ్యర్థాలను మళ్లించుట, వ్యవస్థాపించి బడిన ఎస్.డబ్లు.ఎం. పార్క్ నుండి అభివృద్ధి పెంపొందించుట.
- మనకు కావలసినది కేవలం సాధారణ పరిజ్ఞానం ఈ యొక్క విధానం కొరకు కోట్ల రూపాయలు కాదు.